క్లుప్తంగా

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

మాడుగుపల్లి : మండల కేంద్రంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రంలో సబ్సిడీ జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఏఓ సైదానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కిలోల జీలుగ విత్తనాల బ్యాగు సబ్సిడీపై రూ.842, 40 కిలోల జనుము విత్తనాల బ్యాగు రూ.1224, 20 కిలోల పిల్లి పెసర విత్తనాల బ్యాగు రూ.703 చెల్లించి పొందవచ్చని పేర్కొన్నారు. అవసరం ఉన్న రైతులు ఆగ్రో సేవా కేంద్రంలో లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని ఆయన సూచించారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

కొండమల్లేపల్లి : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్‌లో పని చేసే కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి అధికారులను కోరారు. కొండమల్లేపల్లిలోని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్‌లో 20ఏళ్లగా పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులను బడ్జెట్ లేదనే సాకుతో ఆరు నెలలుగా దూరం పెట్టడం సమంజసం కాదన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రీసెర్చ్ సెంటర్ శాస్త్రవేత్త రాజుగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు.

శిక్షణ శిబిరాల ఏర్పాటు అభినందనీయం

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిరాల ఏర్పాటు అభినందనీయమని దేవరకొండ సీఐ శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన డప్పు, పియానో శిక్షణ తరగతులను అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాపోలు నిరంజన్, ఉమామహేశ్వర్, పంతులాల్, భాస్కర్‌రెడ్డి,వెంకటేష్, రాజ్‌కుమార్‌రెడ్డి, గిరి, కిషన్‌లాల్, కుమార్ఎ, శ్రీను, నల్ల నర్సింహ, వీవీఆర్ పాల్గొన్నారు.

రైతుబంధు పథకం దేశానికి ఆదర్శం

వేములపల్లి : రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ రాజగోపాల్‌రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పెదపంగ సైదులు, నగేష్, సైదిరెడ్డి, నక్క హరీష్, రవి, మల్లారెడ్డి, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.

ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేయాలి

పెద్దవూర : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా పారదర్శకంగా కొనుగోలు చేపట్టాలని పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాయిన వానికుంట, పర్వేదుల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎస్ఐ పచ్చిపాల పరమేష్, వ్యవసాయ అధికారి కె.సందీప్‌లతో కలిసి పరిశీలించి మాట్లాడారు. వీరి వెంట మురళీ, పీఏసీఎస్ సీఈఓ వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

అడవిదేవులపల్లి : గ్రామంలో బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, పిల్లల అమ్మకాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముదిమాణిక్యం సర్పంచ్ తుమ్మల ఏడుకొండలు అన్నారు. ఐసీడీఎస్–ఐసీపీఎస్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని సర్పంచ్, ఉప సర్పంచ్ గువ్వల గురువయ్యల అధ్యక్షతన నిర్వహించిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు జల్లెడ నాగలక్ష్మి, బచ్చలకూరి పున్నమ్మ, బిల్ కలెక్టర్ వట్టేపు వెంకటేశ్వర్లు, కుమారీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, రమణి, స్థానికులు కోటేశ్వర్‌రావు, అంగన్‌వాడీ టీచరు నాగలక్ష్మి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ టౌన్ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో భాగంగా శుక్రవారం వెలువడి సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో కేంద్రీయ విద్యాలయం మిర్యాలగూడ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. 35మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో 35మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించినట్లు మినీ మల్లావత్ తెలిపారు. ఈ పరీక్షల్లో జి. సాయి రామ్ చరణ్ తెలిపారు. ఈ ఫలితాల్లో జి. సాయి రామ్ చరణ్ 473 (94.6 శాతం) మార్కులతో ప్రథమ ర్యాంకు, పి. స్వాతి 468 (93.6శాతం) మార్కులతో ద్వితీయ ర్యాంకు, ఆర్. రేవంత్ 466 (93.2శాతం) మార్కులతో తృతీయ ర్యాంకును సాధించారు. మంచి ప్రతిభా కనబరిచిన విద్యార్థులను ఆధ్యాపక బృందం అభినందించింది.

ధాన్యం కొనాలంటూ రైతుల రాస్తారోకో



పెద్దఅడిశర్లపల్లి : రోడ్డుపై ముళ్ల కంచే వేసి ధర్నా నిర్వహిస్తున్న రైతులు



గుర్రంపోడు : కొప్పోలులో రాస్తారోకో చేస్తున్న రైతులు

పెద్దఅడిశర్లపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని చిల్కమర్రి స్టేజీ వద్ద కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై ముళ్ల కంచె వేసి రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం, లారీల కొరతతో తాము నెల రోజుల నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బంది పడుతున్నామన్నారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతుల గంటకు పైగా ధర్నా న్విహించడంతో కిలో మీటరు మెర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ కార్యక్రమంలో రైతులు తదితరలున్నారు.

గుర్రంపోడు : రోజుల తరబడి లారీలు రాక కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిలిచిపోయి పడిగాపులు కాయాల్సివస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు శుక్రవారం కొప్పోలు గ్రామంలో నల్లగొండ–దేవరకొండ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. పది వేల బస్తాల ధాన్యం ఎత్తి లారీలు రాక నిలిచిందని, తరుగు పేరుతో కోతలు విధించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. తడిసిన వడ్లు కొంటామని ముఖ్యమంత్రి అంటున్నారని, నెలరోజుల క్రితం తేమ వచ్చిన ధాన్యం కూడా కొనుగోలు చేసే పరిస్థితి లేదని అన్నారు. నల్లగొండ – దేవరకొండ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో అక్కడకు చేరుకున్న తహసీల్దార్ హుస్సేన్ మిల్లర్లతో మాట్లాడి ట్రాక్టర్లపై నేరుగా మిల్లుకు పంపించేలా ఒప్పించడంతో రైతులు శాంతించారు. వ్యవసాయాధికారి మాధవరెడ్డి, ఎస్ఐ శివప్రసాద్‌లు రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. రాస్తారోకోలో మాజీ సర్పంచ్ అంతటి యాదయ్య, కొత్త నాగరాజు పలువురు రైతులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరుతూ రైతులు శుక్రవారం హైద్రాబాద్ –నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు. రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ లారీలు సకాలంలో రాకపోవడంతో కొనుగోళ్లలో తీవ్ర జాప్యం నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో 15రోజుల నుంచి కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు వాపోయారు. ఓ రైతు మండుటెండలో సైతం ప్రధాన రహదారిపై పడుకొని నిరసన తెలిపాడు. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. రైతుల ఆందోళనతో పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

సమస్యల పరిష్కారానికే 'మన ఊరికి మన ఎమ్మెల్యే'



పూసలపహాడ్‌లో గ్రామస్తులతో కలిసి సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే భగత్

మాడుగులపల్లి : క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'మన ఊరికి మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ తెలిపారు. మండలంలోని అభంగాపురం ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం తొలుత పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించి మీడియాతో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లని, సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అంతకుముందు గ్రామంలో వాడవాడనా ఆయన పర్యటించి ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోతుల బెడద అధికంగా ఉందని, డ్రెయినేజీ, మిషన్ భగరథ నీటి సరఫరాలో ఇబ్బందులున్నాయని గ్రామస్తులు ఆయన దృష్టికి తెచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రూ. 20 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ నడిబొడ్డున బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పూసలపహాడ్ గ్రామంలో పర్యటించి గ్రామస్తులు, అధికారులతో సమావేశమయ్యారు. గ్రామంలో రూ.97 లక్షలతో బీటీ రోడ్డు, 27 లక్షలతో సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణం, అభివృద్ధి పనులకు రూ.10 లక్షల సీడీపీ నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచంద్ర నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరుగు పెద్దులు, నిడమనూరు మార్కెట్ కమిటీ చెర్మన్ మర్ల చంద్రారెడ్డి, డైరెక్టర్ ఖాసీం, మాజీ చైర్మన్ జానయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చేకూరి హనుమంతరావు, మాడుగులపల్లి, నిడమనూరు మండల అధ్యక్షులు బాబయ్య, సత్యపాల్, పూసలపహాడ్ గ్రామశాఖ అధ్యక్షుడు పోతురాజు రాములు, మాజీ సర్పంచ్ సాయులు, రాంబాబు, రఘునాథరెడ్డి, జిల్లా నాగరాజు, కోటేష్, నాయకులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నాగార్జునసాగర్ : యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎంసీకేఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నందికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే క్రీడా మైదానం నుంచే ప్రారంభం అవుతుందన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, కౌన్సిలర్లు ఆదాసు నాగమణివిక్రం, ఈర్ల రామకృష్ణ, మంగ్లానాయక్, మోహన్‌నాయక్, నాయకులు సుందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, బిక్ష నాయక్, వినయ్‌రెడ్డి, పగడాల సైదులు, రాజశేఖర్, అంజిబాబు, శివ, చారి, శ్రీను పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

బ్రిజేష్ భూషణ్ దిష్టిబొమ్మ దహనం

మిర్యాలగూడ అర్బన్ : రెజ్లర్లపై లైంగిక వేధింపులకు నిరసనగా బీజేపీ ఎంపీ బ్రిజేశ్ భూషన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏఐకెఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో అతడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందంర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ అంతర్జాతీయంగా దేశానికి పతకాలు తెచ్చి గౌరవాన్ని, ప్రతిష్టలను పెంచిన వారిపై వేధింపులు ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడావత్ రవినాయక్, నాయకులు వస్కుల సైదమ్మ, వెంకటయ్య ఉన్నారు.

శ్మశాన వాటిక స్థలాన్ని గ్రామస్తులకు అప్పగించాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కోమటిగూడెం గ్రామ పంచాయతీ శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జాకు గురి చేస్తున్నారని కోమటిగూడెం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం కబ్జాకు గురవుతున్న శ్మశాన వాటికను కాపాడాలని గ్రామస్తులు తహసీల్దార్ కేసీ ప్రమీలా, ఎంపీడీఓ అలివేలు మంగమ్మకు గ్రామస్తులు ముకుమ్మడిగా వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కోమటిగూడెం గ్రామస్తులు మాట్లాడుతూ.. కోమటిగూడెం గ్రామానికి కంపాసాగర్ గ్రామ శివారులోని సర్వె నంబర్ 275శ్మున్న శ్మశాన వాటిక ప్రభుత్వ భూమిని 50ఏళ్ల నుంచి గ్రామస్తులు శ్మశాన వాటికకు వినియోగిస్తున్నారన్నారు. అయితే ఈ భూమిపై దుగ్గెపల్లి గ్రామానికి చెందిన పరిక శ్రీను ఆక్రమించుకోవడానికి చూస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడి గ్రామస్తులకు అప్పగించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, సాలయ్య, అంజయ్య, పద్మ, దుర్గయ్య, మౌనిక, మంగమ్మ, శివ, రవి, నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

హాలియా : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఈనెల 15, 16, 17వ తేదీల్లో నిర్వహించే సీఎం కప్ మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతీపురుషోత్తం కో రారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీల్లో సర్పంచ్‌లు భాగస్వాములు కావాలని కోరారు.

వేములపల్లి : జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 15 నుంచి 17 వరకు మండల పరిధిలోని 15 –36 సంవత్సరాల వయస్సులోపు గల ఆయా గ్రామాల యువతీ, యువకులకు నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీవో దేవిక, ఏఎస్ఐ నరసింహారావు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్‌లో పాల్గొనే క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి కోరారు. సీఎం కప్ క్రీడల నిర్వహణపై శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆసక్తి గల క్రీడాకారులు సెల్. 8309950798, 9948118825లకు సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సత్యనారాయణ, పీజె.నరసింహారావు, సౌజన్య, హంపీ, లోక్యనాయక్, వినోద్ పాల్గొన్నారు.

త్రిపురారం : మండలకేంద్రంలో ఈ నెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని త్రిపురారం ఎంపీడీఓ అలివేలు మంగమ్మ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. 15న కూడా స్పాట్ రిజిస్ట్రేషన్‌లు త్రిపురారం జెడ్పీహెచ్ పాఠశాలలో నమోదు చేసుకుంటారని తెలిపారు. ఈ పోటీలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

'ఉపాధి'లో ప్రతి కూలీకి పని కల్పించాలి

మిర్యాలగూడ టౌన్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామ పంచాయతీ కూలీలందరికీ పనులను కల్పించాలని ఎంపీపీ నూకల సరళహనుమంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూకల సరళ హనుమంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో కొత్త పనులను గుర్తించి అంచనాలు తయారు చేయాలని, గ్రామంలో 200 మంది కూలీలకు పనులను కల్పించాలని, ఉపాధి హామీ పనుల్లో కొలతల ప్రకారం పనులను చేయించాలని, వారికి రూ.272 వరకు వేతనాలు వచ్చే విధంగా చూడాలని, గ్రామ పంచాయతీల్లో గ్రీన్ ప్లాన్ ప్రకారం మొక్కలు ఎంపిక చేసుకోవాలన్నారు. అనంతరం ఎంపీపీ నూతక సరళహనుమంత్‌రెడ్డి చేతుల మీదుగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో ఏపీఓ కళావతితో పాటు పలువురు ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం మాజీ ఎమ్మెల్యే ధర్నా

మిర్యాలగూడ టౌన్ : ఎన్నికల సమయంలో పాలకులు ఇచ్చిన హామీల్లో భాగంగా అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మిర్యాలగూడ మండలం రాయినిపాలెంలో మాజీ ఎమ్మెల్యే నిరసన వ్యక్తం చేశారు. ముందుగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలతో పాటు ఇండ్లు లేకుండా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారందరికి వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, సుజాత, కాకునూరి విజయ్, బుచ్చయ్య, ఉన్నారు.

సోని ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

మిర్యాలగూడ టౌన్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తొలగిస్తామంటూ ప్రభుత్వం నోటీసులు జారీ చేయడంతో ఆందోళన చెందిన వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల రంగాపూర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శి సోని ఆత్మహత్యకు పాల్పడినందున ప్రభుత్వమే నైతిక బాధ్యతను వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోని ఆత్మహత్యకు బాధ్యత వహించి ఆ శాఖ మంత్రి దయాకర్‌రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక సాయం కోసం ప్రయత్నిస్తా

మిర్యాలగూడ టౌన్ : ఈదురుగాలులు, వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న ఇళ్ల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయం కోసం ప్రయత్నం చేస్తానని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని సుబ్బారెడ్డిగూడెంలో గురువారం రాత్రి వీచిన ఈదురుగాలులు, వడగండ్ల వానతో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. అనంతరం బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల తహసీల్దార్ అనిల్‌కుమార్, ఆర్ఐ సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ గజ్జల జయమ్మకోటిరెడ్డి, వెంకట్‌రెడ్డి, నగేష్, మాజీ ఉప సర్పంచ్ ఎస్‌కె సైదులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



మాల్‌లో డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మాల్ పట్టణంలో రూ.5కోట్లతో చేపడుతున్న డ్రెయినేజీ న ఇర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పట్టణాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థికసాయం అందజేస్తుందన్నారు మూడు జిల్లాల కూడలి అయిన మాల్‌లో డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి రూ.5కోట్లతో డ్రెయినేజీ నిర్మాణం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, వెంకట్‌రెడ్డి, పూల యాదయ్య, కొండూరు శ్రీనివాస్, అండేకార్ వెంకటేశ్, అండేకార్ నిరంజన్, నాదిరి రమేశ్, ముద్దం జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

కొండమల్లేపల్లి : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని కేశ్య తండాలో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, సర్పంచ్ రమావత్ రాములు, నాయకులు రమావత్ బీమ్‌సింగ్, రమావత్ తులసిరాం, జోవహర్‌లాల్, శ్రీను, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

దేవరకొండ : విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పది ఫలితాల్లో 10జీపీఏ సాధించిన పాఠశాల విద్యార్థులను అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ రఘువీరాచారి, పాఠశాల డైరెక్టర్ రాజ్‌కుమార్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటా



బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : కార్యకర్తల కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎల్లబోయిన శంకర్, జేత్యతండా పచ్చారిగడ్డ గ్రామానికి చెందిన నేతునూరి శ్రవణ్‌కుమార్‌లు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందారు. వారు బీఆర్ఎస్ సభ్యత్వ తీసుకోవడంతో వారికి ఆ పార్టీ రూ.2లక్షల చొప్పున మంజూరైంది. ఆ చెక్కులను వారి కుటుంబసభ్యులకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు తాను ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులి జగదీష్, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులు, సర్పంచ్ పాశం నరసింహారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఎలకాని రమణ పాల్గొన్నారు.

19నుంచి తెలుగు రాష్ట్రాల మహిళా కబడ్డీ పోటీలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మ్యాట్ పై ఫ్లెడ్‌లైట్ల వెలుతూరులో రాత్రి సమయంలో జరుగుతాయని పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.60వేలు, రెండో బహుమతి రూ. 50వేలు, మూడవ బహుమతి రూ. 40 వేలు, నాల్గో బహుమతి కూ. 30 వేలు, ఐదో బహుమతి కూ. 20వేలు, ఆరో బహుమతి రూ. 18వేలు, ఏడో బహుమతి రూ. 5వేలు, ఎనిమిదవ బహుమతి రూ. 10వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.

ట్రాక్టర్లపై ధాన్యం రవాణా



ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని మిల్లుకు తరలిస్తున్న రైతులు

గుర్రంపోడు : మండలంలోని 12 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు రాక కాంటా వేసిన బస్తాలు పేరుకుపోవడంతో రైతులు ఆందోళన చెందారు. అధికారులు లారీలకు బదులు ట్రాక్టర్లపై ధాన్యం రవాణాకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం తహసీల్దార్ హుస్సేన్ మిల్లర్లతో మాట్లాడటంతో వారు ట్రాక్టర్లపై వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు అంగీకరించారు. ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా కాంటా వేసిన బస్తాలను ట్రాక్టర్లపై మిల్లులకు రవాణా చేసుకునే వారికి ట్రాక్టర్ కిరాయి చెల్లించేలా ఒప్పించారు. దీంతో శుక్రవారం ఒక్కరోజే జిన్నాయిచింత, నడికూడ తదితర కేంద్రాల నుంచి 16 ట్రాక్టర్లపై పాల్వాయి మిల్లుకు ధాన్యం పంపించినట్లు ఏపీఎం మైసేశ్వర్‌రావు తెలిపారు. మిల్లులకు ధాన్యం సేకరణ కోటా పెంచడంతోపాటు మండలానికి సంబందించి ధాన్యం మల్లేపల్లి మిలర్లు కొనేలా అధికారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు.మండలంలో ఆయా కేంద్రాల్లోని 70 వేల క్వింటాళ్ల ధాన్యానికి రోజు 15 నుంచి 20 లారీలు మండలానికి అవసరం ఉండగా ఒకటి, రెండు కూడా రావడం లేదన్నారు. మండలానికి మిర్యాలగూడెం మిల్లు కేటాయించడంతో ఇక్కడి నుంచి ట్రాక్టర్లపై తరలించలేని పరిస్థితి. ఇంకా కేంద్రాల్లోనే 50 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నందున మల్లేపల్లి మిల్లులకు ధాన్యం పంపించేలా చర్యలు తీసుకోవాలని ఉన్నాతాధికారులను కోరామని ఏఓ మాధవరెడ్డి తెలిపారు.

ధాన్యం త్వరితగతిన దిగుమతి చేసుకోవాలి



సాయి సూర్య మిల్లులో వివరాలు సేకరిస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

దేవరకొండ : మిల్లర్లు ధాన్యం వాహనాలను నిలుపుదల చేయకుండా మిల్లుల్లో త్వరితగిన దిగుమతి చేసుకోవాలని జిల్లా పౌసరఫరాల శాఖ అధికారి(డీఎస్ఓ) వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం దేవరకొండ, చింతపల్లి, పీఏపల్లి మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్ మిల్లులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని వడ్లను త్వరితగతిన రైస్ మిల్లులకు పంపి మిల్లుల్లో లారీలు వెంటనే దిగుమతి అయ్యేలా చూడాలని సెంటర్ ఇన్‌చార్జ్‌లకు ఆయన సూచించారు. ఇప్పటికే జిల్లాలో 4లక్షల 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పౌర సరఫరాల డీటీ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, నాంపల్లి ఆర్ఐ హబీబ్, మానిటరింగ్ అధికారులు శరత్, అయ్యూబ్, పీఏపల్లి పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా శంకర్ యాదవ్



నిడమనూరు : మండలంలోని ముకుందాపురం సర్పంచ్ కేశ శంకర్ యాదవ్ సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడిగా శుక్రవారం నియమితులయ్యాడు. ఈ మేరకు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చక్కటి వెంకటేశ్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. కేశ శంకర్ మాట్లాడుతూ సర్పంచ్‌ల సమస్యల పరిస్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనను నియామకానికి సహకరించిన తోటి సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నర్సులు

దేవరకొండ : పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృత్తికి రూపకల్పన చేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె జన్మదినం సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటున్నట్లు హెడ్‌నర్సులు నవనీత,భాగ్యరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సులువిమల, లలిత, నూర్జహాన్, గ్రేసీ, సాగరిక, లావణ్య, నాగేశ్వరి, నాగజ్యోతి పాల్గొన్నారు.